REGD. NO. A. 18

విడి ప్రతి 0-20 న. పై

శుక్రవారం 14-4-61

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 15

## శ్రీ పట్టాభిరామారావు రాజీనామా
### కేంద్రమంత్రి సలహా వీరికి వ్యతిరేకం కావచ్చు

హైకోర్టు తీర్పుమూలంగా విద్య, రవాణాశాఖామాత్యులు శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావుగారు రాజీనామాచేయవలసిన అవసరం వున్నదా లేదా అనే విషయాన్ని పరిశీలించవలసిందిగా ప్రధాని శ్రీ నెహ్రూ కేంద్ర న్యాయశాఖామాత్యులు శ్రీ సేనను కోరారని, వారు ఆ జడ్జిమెంటును పరిశీలిస్తున్నారని తెలుస్తున్నది. పట్టాభిరామారావుగారి రాజీనామాను ఆమోదించడమే సముచితమని శ్రీ సేన సూచించగలరని రాజకీయవర్గాలలో వినికిడి. దీనికితోడు వైస్‌ఛాన్సలర్ వ్యవహారంలో జరిగిన రభస పట్టాభిరామారావుగారిపట్ల ఢిల్లీలోవున్న వ్యతిరేకాభిప్రాయాన్ని బలపరచిందని అంటున్నారు. శ్రీ నెహ్రూ పిలుపుపై ఢిల్లీకి పోయిన శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు గూడా యీ విషయంలో తన పాత్రను నిర్వహించి వుండకపోరని రాజకీయజ్ఞులవూహ.

# మంత్రివర్గ విస్తరణకు ప్రధానిచే స్వస్తివాచకం

## ముఖ్యమంత్రిహక్కుపై నెహ్రూజీకి రాజారామేశ్వరరావు లేఖ:

## ఇదే సూత్రం పార్టీనాయకత్వానికీ వర్తించాలని శ్రీ సంజీవరెడ్డి

—★—

### బలాబలాల ప్రదర్శన ప్రసక్తివస్తే కడకు విస్తరణే జరుగవచ్చు

[ మా హైదరాబాదు విలేఖరి ]

శ్రీ కృష్ణప్ప రాయబారం, శ్రీకృష్ణరాయబారం కాగా, గత కదిరోజులుగా ఆంధ్ర రాజకీయ "రంగస్థలం" హైదరాబాదునుంచి ఢిల్లీకి మారిన విషయం అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఆ ఆటాపోయింది. మంత్రివర్గ విస్తరణ ప్రస్తావనకే వద్దని ప్రధాని శ్రీ నెహ్రూ సలహాయిచ్చారు.

ఆంధ్ర కాంగ్రెసు వర్గాలమధ్య రాజీ కుదుర్చుటలో కేంద్ర వ్యవసాయ ఉపమంత్రి శ్రీ కృష్ణప్ప గతనెలలో కృతకృత్యులయ్యారు. కాని రాజీపరతులు అమలు జరగకపోయేసరికి 'ముఖ్యమంత్రి పర్టీయుల' మరల పేచీతో మళ్లీ అంతా మొదటికి వచ్చింది.

రాజీ షరతులలో మంత్రివర్గవిస్తరణ విషయంలో "ఆంధ్ర కాంగ్రెసువర్గాల మధ్య సమైక్యత చేకూరుటకుగాను శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు సూచించే ముగ్గురిని ముఖ్యమంత్రి మంత్రులుగా తీసుకోవాలి" అనేది ఒక షరతు. ఈ షరతును అమలు జరుపుటంలో పేచీలు యేర్పడింది. మంత్రులను నియమించుకునే హక్కు ముఖ్యమంత్రిదేననీ, శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు కొన్ని పేర్లుసూచించవచ్చునే గాని, ఆయన సూచించిన ముగ్గురినే మంత్రులుగా నియమించాలనటం, రాజ్యాంగబద్ధమైన ముఖ్యమంత్రి హక్కును అన్యులు గుంజుకోవటం కాగలదనీ ఒక రాజకీయ 'ధర్మసందేహాన్ని' మీమాంసలోకి తెచ్చారు. దానితో 'మంత్రివర్గ విస్తరణ షరతు' అన్వయానికి సంబంధించిన మరల పేచీ బయలుదేరి పరిష్కారానికి పెద్దమనిషి శ్రీ నెహ్రూ వద్దకు వెళ్ళింది.

మార్చి 31 తేదీనే ముఖ్యమంత్రి చడీ చప్పుడులేకుండా ఇటు రాజీ సంభాషణలు పారకం విఫలమైనాయని తేలకముందే, విమానం టిక్కెట్టు రిజర్వు చేసుకొని ఢిల్లీకి వెళ్ళి, అక్కడి అగ్రనాయకులతో రాజ్యాంగదత్తమైన తన అధికారం యీ రాజీ షరతువల్ల కుదింపబడుతున్నదనీ, అది అసమంజసమనీ, బ్రహ్మానందరెడ్డిగారు కొన్ని పేర్లుయిస్తే, ఆ జాబితాలోనుంచి ముగ్గురిని మంత్రులుగా తాను తీసుకోవటం రాజ్యాంగవిహితంగాను, తన గౌరవ ప్రతిష్టలకనుగుణ్యంగాను వుండగలదనీ, అవిధమైన అన్వయమే తనకు అనుకూలమనీ శ్రీ సంజీవయ్య ప్రధాని నెహ్రూకు, యితర అగ్రనాయకులకు నివేదించుకొని యీ వ్యవహార పరిష్కారంలో వారి మధ్యవర్తిత్వాన్ని వరించారు. అవిధంగా శ్రీకృష్ణ రాయబారం అన్నివిధాలా విఫలమైంది. అయితే అది విఫలంకాకుండా ఆ రాయబారి రాజీషరతుల ప్రాతిపదికగా శ్రీ నెహ్రూ మధ్యవర్తిత్వాన్ని వరించారు కాబట్టి రాజీ సాంతం విఫలమైందనటానికి వీలులేకుండా వుండినది.

శ్రీ సంజీవయ్య ఢిల్లీనుంచి ఇటు రాగానే, శ్రీ నెహ్రూవద్దనుంచి శ్రీ బ్రహ్మానందరెడ్డికి పిలుపు వచ్చింది. మార్చి 31 తేదీనే శ్రీ సంజీవయ్యగారే బ్రహ్మానందరెడ్డిని, అల్లూరిని గూడా తనతోపాటు ఢిల్లీ రమ్మని కోరారు. కాని బ్రహ్మానందరెడ్డిగారు ఢిల్లీ అనవసరమని నిరాకరించినందువల్ల, ప్రయాణమైన అల్లూరి గూడా తన ఢిల్లీయాత్రను విరమించుకొని, ఒక్క సంజీవయ్యగారు మాత్రమే వెళ్ళటం తటస్థించింది.

ప్రధాని పిలుపుపై బ్రహ్మానందరెడ్డిగారు ఢిల్లీ వెళ్ళొచ్చారు. అక్కడ శ్రీ నెహ్రూజీతో రాజీ షరతులను వివరించి, రాజీ కేవలం మంత్రి పదవులకోసంగాక "ఆంధ్ర కాంగ్రెసు వర్గాలమధ్య సమైక్యతాసాధన" అనే ప్రధాన లక్ష్యంతో కుదిరిందనీ, అందులో మంత్రివర్గ విస్తరణ కేవలం ఒక అంశంమాత్రమేననీ స్పష్టపరచి, ఐక్యత కావాలంటే సుస్పష్టంగావున్న మంత్రివర్గ విస్తరణ షరతును అరమరలు లేకుండా అమలు జరపవలసిందేననీ, లేకపోతే అసలు మంత్రివర్గ విస్తరణే అవసరంలేదనీ, ఆనాడు కాంగ్రెసు

—కొరవ 12-వ పేజీలో.

### ప్రత్యామ్నాయ జాబితా కోరివుంటే....!

ఆంధ్రమంత్రివర్గ విస్తరణకు సంబంధించి మూడుపేర్లేగాకుండ ప్రత్యామ్నాయ జాబితాను కోరివుంటే యిచ్చుటకు ఘంటునాయకులు సిద్ధపడినారని, వీరు యివ్వదలచిన ఆ లిస్టులో శ్రీయుతులు అనం సంజీవరెడ్డి, వై. ఆదినారాయణరెడ్డి, జగన్నాథరాజుగారల పేర్లు వుండినవని ఆంధ్ర రాజధానిలో ఒక వదంతి.

వీరు యీ పేర్లు యివ్వదలచుటలో వుద్దేశ్యం వీరికంటె మొదటివారే మేలనిపించి, వారిని తీసుకోక విధిలేని పరిస్థితి కల్పించడమేననిగూడ రాజకీయజ్ఞుల వూహాజనితమైన వ్యాఖ్య.

1-4-61 తేది నుండి "నిర్మల"

## కాఫీపొడి - కాఫీగింజలు

### తూకముల మార్పు

| రేట్ల వివరం : | | రూ. న.పై. |
|---|---|---|
| స్పెషల్ కాఫీపొడి | 400 గ్రాముల | 3—25 |
| ప్లాంటేషన్ కాఫీపొడి "A" | 400 గ్రాముల | 3—00 |
| హొటలు కాఫీపొడి | 400 గ్రాముల | 2—75 |

ప్యాకింగు 4 సైజులలో దొరుకును.

400 గ్రాముల, 200 గ్రాముల, 100 గ్రాముల, 50 గ్రాముల

— కాఫీగింజలు —

| | | |
|---|---|---|
| నీలగిరి గుండు కాఫీగింజలు | 1 కిలో | 5—40 |
| ,, "A" బద్ద ,, | 1 కిలో | 5—10 |
| రోబస్టా గుండు కాఫీగింజలు | 1 కిలో | 3—90 |


పై ధరలపైన సేల్సుటాక్సు వేయబడును

వ్యాపారస్థులకు మంచి కమీషను యివ్వబడును

గ్రాము : నిర్మల ఫోను : 230

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు




# లావోస్‌లో పరిష్కారం కుదిరినట్లేనా?

## కెన్నడీ గొప్పమనసును కృశ్చేవ్ గమనించినడచుకుంటే కాంగో సమస్య పరిష్కారం కాగలదు

## మనం తగుజాగ్రత్తలోవుంటే చైనా సర్దుకోకతప్పదు

లావోస్‌లో పరిష్కారం కుదిరినట్లేనా? బ్రిటిష్‌వారు రష్యన్లకు పంపిన సూచనలకు రష్యన్లిచ్చిన జవాబులు చాలవరకు సంతృప్తికరంగా వున్నట్లు అందరికీ తోచింది. అమెరికా పక్షం బలపరుస్తూవచ్చిన నేతాశిఘామయ్యకు రష్యన్ల జవాబులు నచ్చినవని కూడా తెలిసింది. అమెరికా అధ్యక్షుడు — బ్రిటిష్ ప్రధాని, రష్యన్ల జవాబులు ముట్టిన తరువాత మళ్లీ కలుసుకుని మాట్లాడుకున్నారు.

ఈలోగా, లావోస్‌లో రాజీ కుదరక పోతే తాము రంగంలోకి దూకెదమని చైనా వారన్నారు.

ఐనప్పటికీ, ఐక్యరాజ్యసమితిలో చైనా (ఎర్రచైనా) రాజ్యానికి స్థానమిప్పించడమనే విషయమై కెన్నడీ — మాక్మిలన్‌గారలు చర్చించినారట. అంతర్జాతీయ వాతావరణం సామరస్యానికి అనుకూలంగా వున్నట్లు దీనివలన తెలుస్తున్నదని కొందరి అభిప్రాయం. ఈ అభిప్రాయం ధృవపడవలెనని శాంతికాములంతా అభిలషిస్తున్నారు.

◆ ◆ ◆

కాంగో విషయమై ఐరాస (ఐక్యరాజ్యసమితి)లో జరిగే రభసమాత్రం శాంతికాములకు ఆవేదన కలిగిస్తున్నది. లావోస్ సమస్య కంటే కాంగో సమస్య చెయ్యిరెట్లు క్లిష్టమైనది. ఐనప్పటికీ దానికిచ్చినంత ధ్యాసాన్ని అమెరికన్లు — రష్యన్లు దీనికియ్యలేదు. హేతువు? మమ్మల్నడిగితే ఎర్రచైనా!

ఏవిధంచేతనైనా చైనాను ఆసియా గడపలోనుంచి దూరంగావుంచవలెనని రష్యన్ల-అమెరికన్లకోర్కె, సంకల్పం. ప్రస్తుతం ఎర్రచైనా ప్రకటించే దురాకుడుతత్వం చల్లబడేవరకు ప్రాకంచిక రాజకీయరంగాన ఎక్కడా చైనాను రష్యా ఉనికి రానివ్వదు. అది రష్యాగొడవ.

అమెరికాగొడవ మరింత క్లిష్టమైనది. రష్యావలె చైనా యూరపియన్ రాజ్యం కాదు. కేదుకాకుంటే లేపు రష్యా ప్రమేపి ఇతరయూరపియన్ రాజ్యాలకు, అమెరికాకు సమానంగానూ, సమీపంగానూవుండే పద్ధతులను అవలంబించకతప్పదు. వీరూ రష్యాకు కొంతచేరువగా అనేక విషయాలలో పోకతప్పదు. ఇది చరిత్రగతియైన భవిష్యద్వాణి కల్పిస్తున్నది. చైనా విషయంలో ఆకరీరవాణి అమెరికన్లకు వేరొక ధోరణిలో కల్పిస్తున్నది: "ఎర్రచైనాను ఎర్రరష్యాయే కంట్రోల్ చేయగలదు గావున అంతవరకు సంపూర్ణంగా అమెరికన్లు రష్యన్లను బలపరచండి. తర్వాతిసంగతి తర్వాత!"

అందువలన చైనా పుణ్యమాయని లావోస్‌లో శాంతి ఏర్పడనున్నది! ఇండియా శాంతిస్థాపనను అమెరికా కోటిక ఇంతగట్టిగా బలపరచడానికి, పాకిస్తాన్ మనతో మరింత చేరువకావచ్చే ప్రయత్నం చేయడానికి ఎర్రచైనాయే కారణభూతమైనది. ఆహా! ఎర్రచైనా ఎంతటి లోకోపకారానికి ఈ విధంగా దోహదమిస్తున్నది!

కాని కాంగోలో చైనా లేదుగదా? అందువలన రష్యన్లు—అమెరికన్లు కలిసి కాంగోలో శాంతిస్థాపన చేయవలసినందుకు మహత్కారణం మరొకటి కావలెను. ఒక్కటి అటువంటిది కన్పిస్తున్నది.

రష్యా ఇంతవరకవలంభించిన కాంగోనీతి సమర్థనీయం కాకున్నా, దానివల్ల ఒక సత్ఫలితం కలిగింది: అమెరికా కాంగోనీతి మారింది. ఇక ఇప్పుడు తెగించాకాదుగా రష్యా లాగితే లాభంలేదు. తటస్థ రాజ్యాలను, ఆఫ్రికాలోని స్వతంత్రరాజ్యాలను కల్పుకునిపోయే ఆఫ్రికానీతిని, కాంగోనీతిని అవలంబించడానికి అమెరికా పూనుకున్నది.; ఇందుకై ఒక నిర్ణాదకప్రకథకాన్ని చేసింది.

ఆ తక్షణం ఏరూపాన్ని దాల్చగలదో ఊహించలిగదా దానిపై వ్యాఖ్యానించవలసినది? కాని అన్ని ఓపికతో ఎదురుచూడవలసిందేగదా? కాగా, అపజయాలెంచేటి అనుచరులకు తీక్ష్ణత అధికం. లేదు క్రుశ్చేవ్ కంటె నజర్ పాశ్చాత్యరాజ్య విరోధియై కాండవిస్తున్నాడు. ఒకప్పుడు 'నజర్ తల తిరిగిందిలే'అని రష్యా నియంత ప్రకటించేవరకూ అరబ్ సమాఖ్య ముఖ్యుడు రష్యా సాయం గైకొంటూనే దేశయంగా ఎర్రచీవారిని ధ్వంసంజేసే విధానమవలంబించి, అదేమని అడిగితే రష్యాను లెక్కచేయక ప్రవర్తించెను. ఇప్పుడు చక్రం ఇటుదిరిగింది. కెయిరోలో ఆఫ్రో-ఆఫ్రికా ప్రజాపక్షాల మహాసభ ఒకటి జరుగబడినది. మార్చినెల (1961) ఆఖరువారంలో జరిగిందీసభ. ఒక సప్తాహమంతా చర్చించి, ప్రతినిధులు ఆఖరురోజున (మార్చి 30 న) ఒక సుదీర్ఘమైన తీర్మానాన్ని ఆమోదించినారు. (ఈ ప్రతినిధులు ఎవరైనదీ వివరం తెలియదు). దానిలోని ముఖ్యాంశమిట్లున్నది:


"ఆఫ్రికా ఖండాన్ని పునఃజయించి, ఆర్థికంగా దానిమీద పెత్తనం చెలాయించే తలంపుతోనే సేవాదళమనే శాంతిసేవక బృందాన్ని ప్రెసిడెంట్ కెన్నడీ నిర్మాణం

—తరువ 11-వ పేజీలో.

### సరిహద్దుగాంధి అరెస్టు

"సరిహద్దుగాంధి" ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖానును, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆరోపించి, పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టుజేసింది. అయూబ్‌ఖాన్ సైనిక ప్రభుత్వం 1958 అక్టోబరులో అరెస్టుజేసి, వృద్ధాప్యం అనారోగ్యం కారణాలవల్ల 1959 ఏప్రిల్ నెలలో విడుదలజేసింది. మిలిటరీ ట్రిబ్యునల్ ఆరేండ్లపాటు గఫార్‌ఖాన్ ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొనరాదని నిషేధించింది.

71 ఏండ్ల వృద్ధపఠాన్ నాయకుడు, భారత స్వాతంత్ర్యయోధుడు అయిన గఫార్‌ఖానుకు కారాగారవాస క్లేశమును కల్గించిన పాకిస్తాన్ ప్రభుత్వ చర్య గర్హ్యనీయము.



# సమితులు:
## సమాజ సేవ

### వెంకటాచలం బడ్జెట్

సమితి సర్వసభ్య సమావేశం 7 తేది శ్రీ రామిరెడ్డి దశరథరామ రెడ్డి గారి అధ్యక్షతన జరిగింది. సమావేశ ప్రారంభంలో శ్రీ పంత్ మృతికి సంతాపసూచకంగా సభ్యులు రెండునిముషాలు మౌనముగా నిలువబడిరి.

1960-61 సంవత్సరపు సవరింపబడిన ఆదాయ వ్యయాలను ఆమోదించినపిమ్మట, 1961-62 బడ్జెటును చర్చించి అంగీకరించిరి.

ఈ సంవత్సరంలో సమితి ఆదాయం రూ 5,63,51 లు; ఖర్చు రూ 5,69,731 లు. సమితి నిర్వహణకు-అంటే సిబ్బంది వగైరాలకు రూ 87,608 లు; రహదారులకు రూ 36,062; సాంఘిక విద్యకు 18,939; వైద్యము, ప్రజారోగ్యము 61,434; వ్యవసాయము 67,000; పశుపోషణ 13,300; గ్రామీణ పరిశ్రమలు 14,246; సాంఘిక సంక్షేమం 16,600; మహిళాభ్యుదయం 9,232; ప్రాథమిక విద్యకు 2,53,590 రూపాయలు యీ సంవత్సరం ఖర్చుచేయబడుతుంది.

ఈ సంవత్సర అభివృద్ధి కార్యక్రమాల సంగ్రహానికేకాకుండా సమావేశం శివ ఆమోదాన్ని తెలియజేసింది. బి. డి. ఓ. శ్రీ రామచంద్రయ్య వందనసమర్పణం చేశారు.

—రాజా.



గత 17 తేది పొదుపు ఉద్యమ సందర్భంలో నెల్లూరులో జరిగిన నాట్యతార పద్మిని నృత్యప్రదర్శనంలో ఆమెకు రజతపాత్ర బహూకరిస్తున్న రివిన్యూబోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ ఉన్నితన్. ప్రక్కన నిల్చున్నవారు శ్రీ రేలంగి, శ్రీ అత్తివరపు రామయ్య కుమార్తె సురేశ్వరి. ఈ ఉద్యమంలో నెల్లూరుజిల్లా 16 లక్షల 35 వేలు వసూలుచేయుట ద్వారా రాష్ట్రంలో ప్రథమంగా వచ్చింది.

### గూడూరు గ్రామసహాయినుల శిక్షణ శిబిరం

ఈ సమితి ఆధ్వర్యాన చెన్నూరులో శాశ్వతంగా యేర్పాటుచేయబడిన గ్రామ సహాయినుల శిక్షణ శిబిరానికి మైకా కార్మిక సంక్షేమ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి గోగినేని సుశీలాదేవి ఎం. ఏ. ప్రారంభోత్సవం జరిపారు. సమితి అధ్యక్షుడు శ్రీ శేషారెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ సి. వి. కృష్ణయ్య వస్తుప్రదర్శనాన్ని ప్రారంభించారు.

శిబిర ప్రారంభోత్సవ సభలో గూడూరు లేడీడాక్టరు కుమారి సత్యవతి కుటుంబనియంత్రణాన్నిగూర్చి; శ్రీమతి లీలాడేవిడ్ గృహ నిర్వహణనుగూర్చి; బి. డి. ఓ. శ్రీ రామానుజం సమితి ప్రగతినిగూర్చి; యస్. ఇ. ఓ. శ్రీ చితిరెడ్డి ఆత్రేయ శ్రీనివాసనుగూర్చి ఉపన్యసించారు.

రెండవనాటి కార్యక్రమానికి శ్రీమతి డి. వరలక్ష్మమ్మ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు చిరంజీవి, పరశురాముడు, రఘుపతిరావు, కె. వి. ఆర్. ఆచార్య, రామిరెడ్డి, శ్రీరాములు వివిధ విషయాలపై ఉపన్యసించారు. డాక్టరు రంగనాయకమ్మ, కుమారి సులు సరోజినిద్యయుంకూడా ప్రసంగించారు. హరిజనవాడలో పారిశుద్ధ్యకార్యక్రమం నిర్వహించబడింది. ఆంధ్రమహిళామండలి కార్యదర్శిని శ్రీమతి లక్ష్మీమదనమోహన్ బహుమతులు పంచారు.

ముఖ్యసేవిక కుమారి సరస్వతి, గ్రామసేవికలు లక్ష్మీదేవి, కృపాదానమ్మ, హెడ్మాస్టరు శ్రీ రంగనాథంగారలు ఆత్యంతోత్సాహంతో శిబిరానికి చక్కని ఏర్పాట్లుచేశారు.


—కొరవ 11-వ పేజీలో.

### నెల్లూరు జిల్లాకు మూడు క్రొత్తబ్లాకులు

రాష్ట్రంలో ఏప్రిల్ ప్రారంభం నుండి 26 ప్రీఎక్స్‌టెన్షన్ బ్లాకులు ప్రారంభించబడినవి.

అందులో నెల్లూరుజిల్లాలో వరికుంటపాడు (ఉదయగిరి తాలూకాలోనిది) సూళ్లూరుపేట, బుచ్చిరెడ్డిపాళెం- మూడు సరిక్రొత్త బ్లాకులు మంజూరైనవి.

ఈ బ్లాకులు ఒక ఏడాదిపాటు, పరిశీలనార్థం, బి. డి. ఓల యాజమాన్యాన వుంటవి. ఆటుపిమ్మట పంచాయతీ సమితులుగా మార్చబడుతాయి.



# రాళ్లపాడు ఎడమకాల్వను వెంటనే త్రవ్వాలె

## కందుకూరు స్వతంత్రపార్టీ మహాసభ విజ్ఞప్తి

కందుకూరుతాలూకా స్వతంత్రపార్టీమహాసభ 2 తేది కందుకూరులో జరిగింది. సర్దారు గౌతులచ్చన్న అధ్యక్షతవహించారు. శాసనసభ స్వతంత్రపార్టీ ఉపనాయకుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. రాష్ట్రపార్టీ అధ్యక్షులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి; పార్టీ ప్రచారకులు శ్రీయుతులు ఎన్. వీరాచారి, ఎన్. విజయరాజకుమార్; రావిపాటి మహానంద, దివి కొండయ్యచౌదరి ప్రభృతులు ఉపన్యసించారు.

సభకు తాలూకాలోని వివిధ గ్రామముల నుండి దాదాపు వెయ్యిమంది ప్రతినిధులు వచ్చారు. నాటి సాయంకాలం హైస్కూలు మైదానంలో జరిగినసభలో పదివేలమంది ప్రజలు పాల్గొన్నారు.

ఈ సభలో శ్రీ అచ్చన్నగారు ఉపన్యసిస్తూ, రాష్ట్ర కాంగ్రెసులోని విభేదాలు, ముఠా పోట్లాటలు, పరస్పర ఆరోపణలు ప్రస్తావించి, ప్రజాస్వామ్య సూత్రాలప్రకారం ఆ మంత్రివర్గం రాజీనామా యివ్వవలసి వుంటుందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు విధిస్తున్న పన్నులు అదిచెల్లించవలసిన వడ్డీలకే సరిపోవడంలేదని శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి విమర్శించారు. సహకార వ్యవసాయం, ప్రభుత్వ వ్యాపారంవల్ల కలుగు నష్టాలనుగూర్చి వీరాచారి, విజయరాజకుమార్ గారలు వివరించి, కాంగ్రెస్ నాగపూరు తీర్మానానికి, కమ్యూనిస్టు సిద్ధాంతాలకు భేదములేదని సిద్ధాంతీకరించారు. పార్టీ కార్యకర్తల కర్తవ్యాన్నిగూర్చి శ్రీ మహానంద సుదీర్ఘోపన్యాసంచేశారు. శ్రీ దివి కొండయ్య చౌదరిగారుకూడా కాంగ్రెస్‌ను, కాంగ్రెస్ వాదులను దుయ్యబట్టారు. శ్రీ కల్లూరు కొండయ్య నాయకులకు స్వాగతంచెప్పారు.

పంచ్ కి మరణానికి మహాసభలో సానుభూతి తెలియజేయబడింది. మంత్రివర్గం రాజీనామాయిచ్చి, బహిరంగవిచారణకునిలవాలని మరోతీర్మానం చేయబడింది. రాళ్లపాడు ప్రాజెక్టు ఎడమకాల్వను వెంటనేత్రవ్వాలని;

—కొరవ 8-వ పేజీలో.





"ఎవరెస్ట్" "ఆస్ బెస్టాస్ సిమెంట్" "ట్రాపోర్డ్‌షీట్స్ మరియు "బిగ్‌సిక్స్" షీట్స్ మీ ఇంటి దారా కప్పులకు


సులభంగా బిగించ వచ్చును — చూచుటకు సొంపుగానుండును — తరుగుబడికి వరనమైనది-ఆనవసరపు ఖర్చులు లేకయే చాలకాలముండును.

ఆస్ బెస్టాస్ సిమెంట్ (ప్రైవేట్) లి., వారిచే ఇండియాలో తయారు చేయబడు చున్నది.

దొరకు చోట్లు.

బి. వెంకటరామయ్య,

పెద్దతోట్లాపీసురోడ్డుపేట—గూడూరు.



2 తేది కోటలో జరిగిన గూడూరుతాలూకా రైతుమహాసభలో నవ్వుతూ నవ్విస్తూ వుపన్యసిస్తున్న ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎన్. వెంకురామానాయుడు, డాక్టరు యం. చెన్నారెడ్డి ప్రభృతులనుగూడా చిత్రంలో చూడవచ్చు.



రైతుమహాసభ నిర్వాహకులు నల్లపరెడ్డి సోదరులు శ్రీనివాసులురెడ్డి, చంద్రశేఖరరెడ్డి

# గూడూరు వార్తలు

*** మా విలేఖరి ***

## చిల్లమున్తూరు ముద్దాయిలు జామీనుపై విడుదల

గూడూరు తాలూకా చిల్లమున్తూరు గ్రామంలో జరిగిన రైటింగు కేసుకు సంబంధించి 9 మందిని గూడూరు రూరల్ పోలీసు అరెస్టుచేసి యీ నెల 7 వ తేది గూడూరు ఫస్టుక్లాసు మేజస్ట్రేటు కోర్టులో హాజరు పరచారు.

11.4.61తేది పై ముద్దాయిలను జామీను పై విడుదలచేశారు. వెయ్యి రూపాయల వంతువయిరువురిచేత ముద్దాయిలలో ప్రతిఒక్కరూ జామీను ఇప్పించాలని, ముద్దాయిలందరు రెండు వారాలవరకు గూడూరు పట్టణంలోనే నివసించాలని, మేజస్ట్రేట్ ఉత్తర్వుచేశారు.

## లారీ ప్రమాదాలు: ఇరువురి దుర్మరణం

ఈ నెల 9 తేది గూడూరుకు వస్తుండిన లారీక్రింద చిల్లకూరు సమీపంలో 12 ఏండ్ల పూరిజన బాలుడు పడి, తీవ్రంగా గాయపడి, స్థానిక ఆసుపత్రిలో చేర్పబడి,10వ తేది మరణించాడని తెలుస్తున్నది. రోడ్డుకు అడ్డముగా ఒక వైపునుండి మరొక వైపుకు దాటుచుండగా యీ ప్రమాదానికి గురైనాడట. గూడూరు రూరల్ పోలీసు దర్యాప్తు చేస్తున్నారు.

* * *

11వ తేది నాయుడుపేటవద్ద మరొక లారీ ప్రమాదం జరిగిందని తెలుస్తున్నది. గూడూరువైపు వస్తున్న లారీక్రింద, దాని వెంటవస్తుండిన కారుడ్రైవరు ఒకరు పడి దుర్మరణం చెందినట్లు తెలుస్తున్నది.

లారీనిదాటి కారు ముందుకు పోబోతూ రోడ్డువెంబడివున్న ఇసుకతిన్నెపై ఎక్కగా, కారుడ్రైవరుకు దిక్కుతోచక కారులోనుండి దూకినాడని, వెనుకవస్తుండిన లారీ అతనిపై పోయి వెంటనే మరణించాడని తెలుస్తున్నది.

## నెల్లూరు జిల్లాలో పోస్టల్ సౌకర్యాలు

### పోస్టుమాస్టర్ జనరల్ వివరణ

గత శనివారం (8 వతేది) ఆంధ్రప్రదేశ్ పోస్టుమాస్టరు జనరల్ శ్రీ మార్కన్ డీలిమా నెల్లూరు విచ్చేసిన సందర్భంలో పత్రికా ప్రతినిధులు వారిని కలిసికొని, నెల్లూరు జిల్లాలో తంతి తపాలా సౌకర్యాల వ్యాప్తిని గురించి వారితో చర్చించారు. చర్చలలో నెల్లూరు మండల తంతి తపాల శాఖ సూపరింటెండెంటు శ్రీ టి. కామయ్యల్ గారుకూడ పాల్గొన్నారు.

పోస్టుమాస్టరు జనరల్ పత్రికలవారితో ముచ్చటిస్తూ, నెల్లూరు టెలిఫోను సిస్టంలో మీటర్ పద్ధతి త్వరలో ప్రవేశపెట్టబోతున్నామనీ; ప్రస్తుతం పనిచేస్తున్న టెలిఫోను యంత్రం తీసివేసి అధునాతనమైన యంత్రాన్ని నెలకొల్పనున్నట్లు,దీనివల్ల త్వరత్వరగా టెలిఫోను కాల్సు అందించుటకవకాశం కల్గుతుందని చెప్పారు. తృతీయ ప్రణాళికలో ఉదయగిరి, వింజమూరు, అల్లూరు, ఆత్మకూరు, కోట వగైరా ప్రాంతాలకు కూడ టెలిఫోను వసతి ఏర్పాటు చేయబడగలదనీ, 1961—62లో బుచ్చిరెడ్డిపాలెంలో టెలిఫోను ఎక్స్చేంజి నెలకొల్పనున్నట్లు ఆయన వెల్లడించారు. శింగరాయకొండలో టెలిఫోను ఎక్స్చేంజి ఏర్పాటు జరుగుతున్నట్లుకూడ చెప్పారు. మద్రాసునుండి అకౌంట్సు ఆఫీసు త్వరలో హైదరాబాదుకు మార్చబడనున్నదనీ, అది జరిగినప్పుడు యీ నెల టెలిఫోను బిల్లులు, రెండు మూడు నెలల తర్వాతగాకుండా, ఆ మరునాటి నెలలోనే అందచేయబడగలవని అన్నారు.

ఎక్స్‌ప్రెస్ డెలివరి జాబులను డెలివరి చేయుటలో జరిగే ఆలస్యమును గురించి తనిఖీ చిస్తానని పి. యం. జి. హామీయిచ్చారు.

నెల్లూరు హెడ్ పోస్టాఫీసులో ప్రస్తుతం రాత్రి 8.30 గం॥వరకు జరుగుతున్న స్టాంపుల విక్రయం యికమీదట సా. 6 గం॥వరకే పరిమితం చేయడం ప్రజలకు అసౌకర్యంగావుందని చెప్పగా, రాత్రి 8 గం॥వరకు టెలిగ్రాఫ్ ఆఫీసులో కవర్లు కార్డులు గాకుండా పోస్టల్ స్టాంపులనుమాత్రమే విక్రయించే ఏర్పాటు చేస్తామనీ; నెల్లూరు రైల్వేప్లాట్‌ఫారంమీద మెయిల్ ఎక్స్‌ప్రెస్ బండ్లు రాకకు 10 నిముషాలముందు క్లియరెన్సు చేసే ఏర్పాటుతో ఒక లెటర్ బాక్సును పెట్టిస్తామనీ, రైల్వే శాఖవారితో సంప్రదించి నెల్లూరు ఆర్. యం. యస్. ఆఫీసుముందు ప్రజలు వర్షానికి తడవకుండా షెల్టరు నిర్మిస్తామనీ, యీలోగా ప్రస్తుతం ముందువరండాలో ఒక భాగం యిస్తామని చెప్పారు.

గ్రామాలలో బ్రాంచి పోస్టుమాస్టరులు తపాలాను సరిగా బట్వాడా చేయడంలేదని ఫిర్యాదులు వస్తున్నవని వారిదృష్టికి తీసుకొని రాగా, అందుకు మూలకారణం సిబ్బందిని ఎక్కువ చేస్తున్నామని చెప్తూ, అలాంటి ఫిర్యాదులను తమదృష్టికి తీసుకొనివస్తే తప్పక చర్యతీసుకుంటామని పోస్టుమాస్టర్ జనరల్ చెప్పారు. —మా. వి.

## నెల్లూరు ముచ్చట్లు

(6-వ పేజీ తరువ)

మాతాలు, వర్గాలు, కులతత్త్వాలకు పూర్తిగా గురిచేయబడుతున్న యీ సమాజం నైతిక పునరుద్ధరణ కృషికి పూనుకోవాలని శ్రద్ధానంద ఆశించి! ఎంత వెర్రివాడండి మన పెహూ!!

## నెల్లూరు సినిమాలు

శేష్‌మహల్: భక్త జయదేవ
రంగ మహల్: భార్యాభర్తలు
విశాయక: శ్రీకృష్ణ రాయబారం
శ్రీ కృతహాలు: కట్‌పుత్లీ (హిందీ)
విజయమహల్: ఏర్ మెయిల్ (హిందీ)
మ్యాటినీ: The Naked Earth
వెంకటేశ్వర: జయసింహ
మ్యాటినీ: హమ్‌రాహీ (హిందీ)
వాణి: సువర్ణసుందరి
మ్యాటినీ: Gun Man's Walk
విజయలక్ష్మి: శ్రీ శపథం

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| పాత మొలగొలుకులు పుట్టి 1-కి | | 460—0—0 |
| క్రొత్త మొలగొలుకులు | రూ. | 370—0—0 |
| పాత మొ॥ బియ్యం 166 సా. | | 58—0—0 |
| క్రొత్త మొ॥ బియ్యం 166సా. | | 48—0—0 |

## నీటిమట్టం

| | |
|---|---|
| కనిగిరి రిజర్వాయరు | 17.85 అ. |
| నెల్లూరు చెరువు | 15.10 అ. |

వేసవి కాలం
వాయిల్ గుడ్డలు
హాయిని ఇచ్చును
★
రుబియా వాయిల్
స్విస్ వాయిల్
జె. డి. వాయిల్
రాణీ వాయిల్
ఫుల్ వాయిల్
చికన్ వాయిల్
* * * *
ఇంకనూ యెన్నో రకాల వాయిల్ గుడ్డలు చాల సాగసైనవి వున్నవి.
దయచేసి వచ్చి చూడండి
*
సిల్కు పేలెస్
ట్రంకురోడ్డు,
నెల్లూరు

మీకు కావలసిన హెర్కులెస్ ఫిలిప్స్‌సైకిళ్ళు మద్రాసుకన్న సరసమైనధరలకు దొరకును
సుధాకర్ ఏజన్సీ,
(ఏ. సి. పార్కుకు తూర్పు)
ట్రంకురోడ్డు—నెల్లూరు

పసిరికలు -
- కామెర్లు
భయపడపనిలేదు
★
డాక్టరు ని. రామయ్యంగారు,
రంగనాయకులపేట – నెల్లూరు.

## NOTICE

Mr. G. Kameswara Rao, our ex-Inspector is no longer associated with our Company and we are not responsible for any transactions entered into with him. We would request our constituents to contact our Branch Office at Trunk Road - Nellore, directly for all their insurance requirements.

NEW INDIA ASSURANCE COMPANY, Ltd., MADRAS.

# కవిత్రయంలో తరతమభేదకల్పన అనుచితం

## కవిత్రయ జయంతుల సభలో శ్రీ కేతవరపు రామకోటిశాస్త్రి ఉద్ఘాటన

———:x:———

## కొండా రామచంద్రారెడ్డి, దర్భా వెంకటకృష్ణమూర్తి, కేతవరపు రామకోటిశాస్త్రి, మామిడిపూడి రామకృష్ణయ్యగార్లకు శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారి సన్మానం

ఆంధ్ర మహాభారతమును మరలా నవరించి కూర్పు చేయించాలనీ, కవిత్రయ భారతానికి పదకోశం ఏర్పాటుచేయించవలసిన అవసరం ఏంతైనా కలదనిజెప్తూ, యీ కార్యభారమునకు ప్రభుత్వంగాని లేదా ఏదోఒక విశ్వవిద్యాలయంగాని పూనుకోవలసినదిగా, నెల్లూరు పురమందిరంలో గత 8, 9 తేదులలో జరిగిన కవిత్రయ జయంతుల సందర్భంలో మాట్లాడుతూ, శ్రీ కేతవరపు వెంకట రామకోటిశాస్త్రిగారు కోరారు.

ఆంధ్ర మహాభారతకృతికర్తలు—నన్నయభట్టు, తిక్కనామాత్యుడు, యెఱ్ఱాప్రగ్గడ—కవిత్రయ జయంతులు నెల్లూరు పురమందిరమున ఈ నెల 8, 9 తేదులలో, నెల్లూరు వర్ధమాన సమాజమువారి ఆధ్వర్యమున జయావహంగా జరిగినవి. కవిత్రయ జయంతులు, నెల్లూరుమండలమునందలి కవులు, పండితులు సాహితీప్రియులు, సాహితీశక్తులను బాగుగా ఆకర్షించాయి. కడకవాస్తవ్యులు, సరస్వతీపుత్ర శ్రీ పుటపర్తి నారాయణాచార్యులు, నెల్లూరు వి. ఆర్. కాలేజి ఆంధ్రభాషోపన్యాసకులు విద్వాన్ శ్రీ పిసుపాటి విశ్వేశ్వరశాస్త్రి, ఒంగోలుప్రాంతీయులను ప్రస్తుతము వెల్లంకొండ కాలేజి ఆంధ్రభాషోపన్యాసకులు, తిక్కనశిల్పము—వేదాంతమునుగురించి పరిశోధనజరిపి పి. హెచ్.డి. పట్టమును బొందిన శ్రీ కేతవరపు వెంకటరామకోటిశాస్త్రిగారలు, వరుసగా నన్నయ, యెఱ్ఱాప్రెగ్గడ తిక్కన, జయంత్యుత్సవాలలో కవిత్రయం కవితారీతులగురించి గావించిన విషయపరిజ్ఞాన సముచయమైన ప్రసంగములు, సదస్యులలో సాహిత్యంపై జిజ్ఞాసనుపురికొల్పి, అందరి ప్రశంసల బొందినవి.

స్థానిక న్యాయవాది 'ప్రాగ్జ్యోతి' కావ్యకర్త శ్రీ కొండా రామచంద్రారెడ్డి, వి.ఆర్. కాలేజి ఆంధ్రభాష శాఖాధిపతి దర్భా వెంకటకృష్ణమూర్తి, శ్రీమద్రామాయణమును టీకాసహితముగ రచించిన నెల్లూరు న్యాయవాదులు శ్రీ మామిడిపూడి రామకృష్ణయ్య, శ్రీ కేతవరపు వెంకటరామకోటిశాస్త్రిగారలకు, కవికులచకోరచంద్రులు, వదాన్యశేఖరులైన శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారొసగిన కవిసన్మానములు, కవిత్రయ జయంత్యుత్సవాలకు శోభనుకూర్చినవి.

### రామకోటిశాస్త్రి

ఈ నెల 9 తేది సాయంత్రం జరిగిన తిక్కన జయంతిసభకు వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డిగారు అధ్యక్షత వహించి తిక్కనకాలంనాటి రాజకీయ, సాంఘిక పరిస్థితులపైన, తిక్కన అద్వైతమత సిద్ధాంతం గురించి మాట్లాడిన పిమ్మట శ్రీ కేతవరపు వెంకటరామకోటిశాస్త్రిగారు కవిబ్రహ్మను గురించి ఆసక్తిజనకమైన మహోపన్యాసం చేశారు.

శ్రీకృష్ణద్వైపాయనుడు చెప్పిన సంస్కృత భారతకథను తెనుగునుడికారంలో కవిత్రయం సొంపుగా, మహాద్భుతంగా, కరమార్ద దృష్టితో రచించినారనీ, తెనుగుమహాభారతం అనేది లేకపోతే ఆంధ్రభాషే లేదనీ, ఆంధ్రదేశంగూడా లేదనీ శ్రీ రామకోటిశాస్త్రిగారు అన్నారు.

కవిత్రయంలో కీర్తిప్రతిష్ఠలు బొందినవారు, ఎక్కువ గౌరవింపబడినవారు శ్రీ తిక్కనయనీ, తెనుగుభాషఅంటే తానై, తానే తెనుగుభాషయై తిక్కన సమున్నత కర్యాణగల మహాభారతమును రచించినారనీ, కాని కవిత్రయంలో తరతమభేదం చేయడం తనకిష్టంలేదనీ చెప్తూ, భారతరచనకు నన్నయ పునాదివేశాడనీ, నన్నయ భారతాన్ని తిక్కన సమగ్రంగాచదివి, నన్నయ వేసిన పునాదిని ప్లానుప్రకారం నడిపించి, నన్నయ కరువును దక్కించినవాడు తిక్కన అనిగూడ శ్రీ రామకోటిశాస్త్రిగారన్నారు. మహాభారతరచన ఆదిపర్వంనుండి చిట్టచివరివరకు ఒకేవిధమైన నిర్మాణంగా తనకు కన్పిస్తున్నదనీ, ఆదిపర్వంలో "పాతబుద్ధియుండు కృతనిశ్చయుడైన దుర్యోధనుడు..." విరాట్ పర్వంలో "పాతకియైన సుయోధనుడు"గా రూపొందినాడనీ; యిట్లే ఆదిపర్వంలో ధర్మరాజు అంతఃకరణ ప్రవృత్తినిగురించి నన్నయ చేసిన విశేషణాలను తుదివరకు తిక్కనగూడ వాడినాడనీ; తిక్కనగారి ప్రౌఢిమకీ, నన్నయ ప్రౌఢిమకీ భేదంజూపేవారు కొందరున్నప్పటికీ, నన్నయ ప్రౌఢి ప్రౌఢయనీ, తిక్కన ప్రౌఢి గట్టిదిగా కన్పించడంలో తారతమ్యం సహజమేనని శ్రీ రామకోటిశాస్త్రిగారు వివరించి చెప్పారు.

ప్రబంధములు విజయనగర సామ్రాజ్య కవుల సృష్టిమాత్రమే కాదనీ, తిక్కనగూడ తనకృతులను ప్రబంధమండలిగా పేర్కొని వున్నారనీ; నన్నయ, తిక్కనలలో చెదురుగా వున్న ప్రబంధలక్షణాలను అలసాని పెద్దన, పింగళిసూరన యిత్యాది ప్రబంధకవులు వుపయోగించుకొని వాటిని విస్తృతం చేశారని శ్రీ శాస్త్రి సదివారు మూలానుసారి ఏకద్యానికి అశక్యమేగాని, మహాకవికి అనుకృతిగా అల్లుకొనిపోయే శక్తి వుంటుందని చెప్తూ, అట్టివారే నన్నయ, తిక్కనలని శ్రీ రామకోటిశాస్త్రి అన్నారు.

సంస్కృతభారతాన్ని తెనుగుచేసి కవిత్రయం మహాభారతంలో పొల్లుపోనీ శైల్యం కాదనీ, వ్యాసుడు చేసిన తప్పులను నన్నయ సవరించినాడని చెప్పడంగాని, భారత విమర్శనలో వ్యాసుని శ్లోకంకంటే 'యీకవిత్వం బాగుంది' అని చెప్పడం మంచిది కాదనిచెప్తూ, వ్యాసుని దయావిశేషం వల్లనే భారతం మనకు ప్రసాదితమైందనే గౌరవభావం వ్యాసునిపట్ల కవిత్రయం వెల్లడిచేసి వున్నారని, వ్యాసునిపై నింద అనుచితమనీ శ్రీ రామకోటిశాస్త్రి గారన్నారు.

### నారాయణాచార్యులు

సంస్కృతాంధ్ర, తమిళ, మళయాళ, కన్నడ, మహారాష్ట్ర, హింది భాషలలో పాండిత్యమును, ఆంగ్ల, జర్మను, రష్యన్ భాషలలో మంచి పరిచయం సంపాదించిన బహుభాషాకోవిదుడు, సరస్వతీపుత్రబిరుదాంకితులైన శ్రీ పుటపర్తి నారాయణాచార్యులవారు నన్నయభట్టారకుని జయంతికి అధ్యక్షతవహించి, మాట్లాడుతూ, నన్నయ కవిత్వంపై విమర్శాత్మకమైన ప్రసంగం చేశారు.

భారత కవిత్రం దొంగచాటుదనీ, కాని వ్యాసభగవానుడు అక్కడక్కడ తప్పులేదనీ, కవిత్రయం సంస్కృతభారతానికి మెరుగుపెట్టినారనిచెప్పడం, వ్యాసభారతమునుకించపరచడమేనని (యీ విషయం శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి సద్దేశించి చేయబడిందని సదస్యులు భావించారు); తెనుగులోకంటె సంస్కృతంలో వ్యాసుడు మహోత్కృష్టమైన కావ్యశిల్పంచేశాడనీ; సంస్కృత భారతమును మరచినప్పుడే తెనుగు భారతమును హర్షించగలమని శ్రీ నారాయణాచార్యులు వ్యక్తం చేశారు.

నన్నయమీద తనకు అమితగౌరవంకలదనీ, కన్నడమహాకవి పంపడు వ్రాసిన భారతమును నన్నయ అనుసరించినాడనీ; శ్రీ పూతలపట్టు శ్రీరాములురెడ్డిగారన్నట్లు నన్నయ అరణంగవి అనే అభిప్రాయంకూడ కలదనీ, నన్నయకుముందు తెలుగుకావ్యాలున్నాయనీ, నన్నయతో సమానులైనవారు ఆంధ్రసాహిత్యంలో వున్నారనీ శ్రీ నారాయణాచార్యులు చెప్పారు.

నన్నయసృష్టి కాళిదాసులో లేదనడం నిస్సారంగా వుందనీ, కాని నన్నయభట్టుకు మాత్రం ప్రాచీనకవులపై భక్తిభావం లేదనీ,

—కొరవ 10-వ పేజీలో.

# కవిత్రయ జయంతుల శాశ్వతనిర్వహణకు శ్రీ రామరెడ్డిగారి రు. 11 వేల భూరివిరాళం

స్థాపితము : 1906. రిజిస్టర్డు ఆఫీసు : ఉడిపి, సౌత్ఇండియా.

## ది కెనరాబ్యాంకింగు కార్పొరేషన్

### లిమిటెడ్

### (షెడ్యూల్డు బ్యాంకు)

(31—12—60 తేదినాటికి)

| | |
|---|---|
| వసూలైన మొత్తము | రూ. 25,00,000/- లు |
| మూలధనము | రూ. 19,35,000/- లు |
| డిపాజిట్లు | రూ. 8,72,72,000/- లు |
| లావాదేవి మొత్తము | రూ. 10,84,17,000/- లు |

(కడపటి వెయ్యివరకు పూర్ణసంఖ్య జేయబడినది)

మైసూరు - మద్రాసు - కేరళ - ఆంధ్రప్రదేశ్ - మహారాష్ట్ర - పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో పరివ్యాప్తమైవున్న 62 బ్రాంచిలు; దేశమంతటా విజన్సీ ఏర్పాట్లతో - ఈ బ్యాంకు మీకు అత్యుత్తమమైన బ్యాంకింగు సదుపాయాలు సమకూర్చగలదు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ బ్యాంకుకు ఈ క్రిందిచోట్ల బ్రాంచీలు గలవు :

చిత్తూరు * రాయదుర్గ్ * ఆదోని * హైదరాబాద్ * సికింద్రాబాద్ * నెల్లూరు * కడప * పొద్దుటూరు * నంద్యాల * చీరాల * తాడిపత్రి.

